# దిక్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 19, 2025 | సంపుటి - 20 | సంచిక 168 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఉపాధిహామీని నీరుగార్చే యత్నం

### రాజయసభలో సోనియా ఆవేదన



న్యూఢిల్లీ : ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీన పరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీన పరచడం చాలా ఆందోళన కరం అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు.

మిగతా 2లో


# అభినవ మండల్ రేవంత్ రెడ్డి



బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లుల ఆమోదంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. భిన్న ధ్రువాలుగా ఉన్న రాజకీయ పార్టీలను ఏకతాటిపై నిలిపారు. శాసనసభ, శాసనసభలో గంటలకొద్ది చర్చ సాగింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ సూచనలు, సలహాలను ఇచ్చేందుకు అవకాశం ఇచ్చారు. గత పదేళ్లలో ఇంత లోతైన చర్చ మరే బిల్లులపైనా సాగలేదు. అన్ని పక్షాలను ఏకం చేయడంతో ఈ బిల్లుల ఆమోదానికి అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళతానని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజనీతిజ్ఞునిగా నిలిచారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లులపై కేంద్రం ఆమోదముద్ర వేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ రిజర్వేషన్లు అమలైతే అభినవ మండల్‌గా, అభినవ అంబేద్కర్‌గా రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోనున్నారు.

### బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ ఉప వర్గీకరణతో చెరగని ముద్ర

## ఇతర రాష్ట్రాలు ఇక ఆయన బాటలో నడవక తప్పని స్థితి





హైదరాబాద్ :

చరిత్రలో సాహు మహారాజ్, తమిళనాట జస్టిస్ పార్టీ... స్వాతంత్ర్య అనంతరం బి.ఆర్ అంబేద్కర్, ఆ పై బీపీ మండల్.... ఇప్పుడు రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ప్రస్తావన వచ్చినప్పుడు స్మరించకతప్పని పేర్లు... మేమెంతో... మాకంత అంటూ వెనుకబడిన వర్గాలు దశాబ్దాలుగా రిజర్వేషన్లలో తమ వాటా కోసం పోరాటాలు చేస్తున్నా పెద్దగా ఫలితం కనిపించలేదు. తెలంగాణలో 2023, డిసెంబరులో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత బీసీల దశాబ్దాల కల నెరవేరేందుకు అడుగులు పడ్డాయి. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కుల గణన చేపడతామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నెరవేర్చారు. కుల గణనను పకడ్బందీగా చేపట్టడంతో పాటు ఆ లెక్కలు.. డెడికేటెడ్ కమిషన్ నియామకంతో బీసీల రిజర్వేషన్ల పెంపునకు బాటలు పర్చారు. బీసీలకు విద్యా సంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర శాసనసభ, శాసనసమండలి తీర్మానాలను ఆమోదించాయి. ఇది బీసీల రిజర్వేషన్ల పెంపు చరిత్రలో అరుదైన ఘట్టం... యావత్ భారతదేశంలో ఒక్క తమిళనాడు మినహా మరెక్కడా బీసీలకు సరైన రిజర్వేషన్లు లేవు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ వర్గాలకు పెద్దన్నగా నిలవడంతో 42 శాతం రిజర్వేషన్ల కల నెరవేరబోతోంది. మరోవైపు ఎస్సీల్లోనూ తాము నిర్లక్ష్యానికి గురయ్యామని, తమ కులాల వర్గీకరణ చేపట్టాలని ఉద్యమాలు దశాబ్దాలుగా సాగుతున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ అంశంపై ఏకసభ్య కమిషన్

మిగతా 2లో

## తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

### ప్రధానిమోడీపై విపక్షనేతరాహుల్ విసుర్లు



న్యూఢిల్లీ : మహాకుంభమేళ విజయ వంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెం టులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శిం చారు. మంగళ వారం లోక్ సభలో వెలు పల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లా డుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయ వంతం కావడంపై ఉత్తర ప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు.

మిగతా 2లో

## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

### హైడ్రా పేరుతో వసూళ్ల దందా

### పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : కేటీఆర్



హైదరాబాద్ : అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించు కుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పం దాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి..

మిగతా 2లో



## ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ

### బిజెపిలో బిసిలకు పెరుగుతున్న ఆదరణ

### ఆత్మపరిశీలనచేసుకోని మాయావతి

ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే.. బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది.

న్యూఢిల్లీ : సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారి పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి

2లో

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

### ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

### దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే

### ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ :

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు.

మిగతా 2లో



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

### అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

హైదరాబాద్ : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది.

2



2

## కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

### లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు

న్యూఢిల్లీ : కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.



## అభినవ మండల్ రేవంత్ రెడ్డి

నియమించడంతో పాటు వర్గీకరణ కేసు రాజ్యాంగ ధర్మాసనం ఎదుటకు వచ్చినప్పుడు మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపి న్యాయపరమైన చిక్కులు తొలగించడంలో ఎంతగానో కృషి చేశారు. ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి. ఏకకాలంలో బీసీ, ఎస్సీల దశబ్దాల కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. దీంతో తెలంగాణవ్యాప్తంగా రేవంత్ రెడ్డి తమ వర్గాల పెద్దన్నగా, తమ కుటంబాల పెద్ద బిడ్డగా వర్ణిస్తూ బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు సంబురాలు జరుపుకొన్నారు.

## ఉపాధిహామీని నీరుగార్చే యత్నం

ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని సోనియా కోరారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

### టరయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం

న్యూఢిల్లీ : ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్భందించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది.

## ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ

ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గగాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్షితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరినామాలు పాఠం నేర్పాయి.

## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి


వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్

మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

### చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం



### మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

ముంబై : నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యాధినేతకు జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుతం ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగాజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది. మతపరమైన పవిత్ర వ్యాఖ్యలు ఉన్న వస్త్రాన్ని తగులబెట్టారనే పుకార్లు రావడంతో, ముస్లింమూక దాడులకు పాల్పడింది. నిర్దిష్ట వర్గానికి చెందిన ఇళ్లను, వారి వాహనాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ముందస్తు కుట్రతో చేసిన దాడులుగా అభివర్ణించారు.

## కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు. కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు- చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

## నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

అందుకే శిలాఫలకం కూలగొట్టిన్నట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిఫై చేయలేకపోయారు. సబ్ స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో, తహశీల్దార్, డీసీకి విషయాన్ని తెలియజేశాను. అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను.. ఇది నా బాధ్యత' అని ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడించారు.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### అప్పడే ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి

నిజామాబాద్ : ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు తారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజలులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కు వైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు సిద్ధమవుతుండడంతో కూలర్‌ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. చెరకు, లస్సీ, మజ్జిగ, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్స్ లాంటి పలు రకాల పానీయాల జ్యూస్ సెంటర్లలో లభిస్తున్నాయి.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం



## నాటి నుంచి నేటి వరకు మారని కాంగ్రెస్ తీరు

## బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

### రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు

### బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి

న్యూఢిల్లీ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

## మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం

హైదరాబాద్ : మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు- చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు- మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ విషయంలో విపక్షాలు మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్న మంత్రి, రాజకీయాలు చేయొద్దని సూచించారు.

## డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ : భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### - కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి





తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నాంచారి మదూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు ఆకుతోట యాకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను, నాంచారి మదూరు గ్రామంలో గండు కోరమ్మ, మహమ్మద్ నబీ, మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంజలి ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంచు రాములు మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, రామలింగం ఉపేంద్ర, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, అభిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

### నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం

### సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ : భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

### శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

## బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

### డీసీపీ విజయ్‌కుమార్

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్యూయెన్సర్లపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. "బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మొత్తం 11 మంది ఇన్‌ఫ్యూ యెన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ముందుగా ఆధారాలను సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెం చాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ డిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు డిల్లీలో 30కి పైగా ఇళ్లల్లో చోరికి పాల్పడ్డాడు. హైదారాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు అని తెలియకుండా దొంగతనానికి వెళ్లాడు. పెద్ద ఇల్లు కాబట్టి ఎక్కువ నగదు దొరుకుతుందని భావించి చోరికి యత్నించాడని" చెప్పారు.

## పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

### వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు

### సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ

### సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

### తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

న్యూఢిల్లీ : భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్న ఈసీ వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. 10 రోజుల్లోగా పోల్ ప్యానెల్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిటిషనర్లకు సూచించింది. అనంతరం ఈ పిటిషన్ల తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

## స్టాక్ మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్

### లాభాలతో ముగిసిన మార్కెట్లు

న్యూఢిల్లీ : భారత వాణిజ్య లోటు మూడేళ్ల కనిష్టానికి చేరడం, వరుస నష్టాల నేపథ్యంలో చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా మారడంతో మదుపర్లు మళ్లీ కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. సోమవారం లాభాలు అందుకున్న దేశీయ సూచీలు మంగళవారం కూడా అదే జోరును చూపించాయి. చైనా తీసుకుంటున్న ఉద్దీపన చర్యలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచడంతో ఆసియా మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. అదే బాటలో సెన్సెక్స్, నిఫ్టీ కూడా కదలాడాయి.సోమవారం ముగింపుతో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ-, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 75 వేలను దాటింది. చివరకు సెన్సెక్స్ 1,131 పాయింట్ల లాభంతో 75, 301 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 3251 పాయింట్ల లాభంతో 22, 834 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో పేటీ-ఎమ్, పీబీ ఫిన్-టె-క్, జొమాటో, ఐఐఎఫ్ఎల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఛంబల్ ఫెర్టిలైజర్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, భారతీ ఎయిర్-టె-ల్, పిడిలైట్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1055 పాయింట్లు- ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 960 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.57 గా ఉంది.

## కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

### ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ

### రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

న్యూఢిల్లీ : కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకం లోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.



# సంపాదకీయం

## సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు, వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యవసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

# ఆశలు రేకెత్తిస్తున్న అంతరిక్ష అంతర్జాలం



మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి జియో, ఎయిర్ టెల్ టెలికాం సంస్థలు ఎలాన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరం ఉంది. మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలంటే ప్రస్తుత సాంప్రదాయ ప్రోటోకాల్‌తో సాధ్యం కాదు. దీనికి పరిష్కారంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్‌నెట్ మాత్రమే! ఎందుకంటే దీనికి టవర్స్, కేబుల్స్ అవసరం ఉండదు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లో కొంచెం మోడిఫికేషన్ చేసి ఈ శాటిలైట్ ఇంటర్నెట్ పొందవచ్చు. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని మారుమూలలో ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇంటర్‌నెట్ అందుబాటులోకి వస్తుంది. అలాగే నిత్యం ప్రయాణాలు చేసేవారికి వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందడానికి, గ్రామీణ ప్రజలు అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన భౌతిక అడ్డంకులకు ప్రభావితం కాదు. సవాళ్లతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. సర్వీస్ ప్రొవైడర్లు ఇంటర్నెట్ సిగ్నల్స్ ఉపగ్రహానికి పంపిస్తారు. అవి డిష్ ద్వారా వినియోగదారులకు చేరుతాయి. అయితే ఇది మనం అనుకున్నంత సులభం కాదు. వీటికి ఎంతో సాంకేతికతతోకూడిన ఉపగ్రహాలు అవసరం. భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో తగు పరికరాల సహాయంతో భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశంనుండి డేటాను ప్రసారం చేసి స్వీకరించవలసి ఉంటుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది. ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచడం వలన ఉపగ్రహం భూమిచుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో పూర్తి భ్రమణం చేస్తుంది. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో అంటే సుమారు సెకనుకు 1,86,000 మైళ్ళుతో నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడ నుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను. ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్‌ల వలే వేగంగా ఉండకపోవచ్చుగానీ భూమి మీద చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్-ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఈ పద్ధతిలో ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాలు ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం లాంటివి పరోక్షంగా వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి. కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం. జాప్యాన్ని నివారించి ఇంటర్నెట్ వేగం విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. భవిష్యత్తులో ఇది చౌకగా అందించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

# ఔరంగజేబ్ సమాధి తొలగింపునకు డిమాండ్

### నాగపూర్‌లో హింసాత్మక ఘటనలు

### పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలు

ముంబై : మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి నాగ్‌పూర్‌లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది. నాగ్‌పూర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్‌కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు- ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్‌పూర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్‌పేట్, లకడ్‌గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్‌దర, నందన్‌వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్‌నగర్‌లలో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక, నాగ్‌పూర్‌లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు- ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్నానికల్లా కొత్వాలి, గణేశ్‌పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నిస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# ధరలతో సామాన్యుల కుదేలు

విజయవాడ : ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం.

# అమెరికా ఫస్ట్ అంటే.. అమెరికా మాత్రమే కాదు

### యూఎస్ ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బర్డ్


న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టు-బడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

# మహిళను చంపి ముక్కలుగా కోసి...

అనకాపల్లి : ఓ మహిళను చంపి ఆమె శరీర భాగాలను బెడ్‌షీట్‌లో మూటకట్టి కల్వర్టు కిందపడేశారు. ఈ సంఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బయ్యవరం గ్రామ శివారులో కల్వర్టు కింద ఓ బెడ్‌షీట్‌లో మాంసపు ముద్దులు, రక్తపు మరకలు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బెడ్‌షీట్‌ను పరిశీలించగా ఓ మహిళ చేయి, కాళ్లు ఉన్నట్టు- గుర్తించారు. మృతురాలి వయసు 40 ఏళ్లు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివిధ పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసు వివరాలతో పాటు- స్థానిక సిసి కెమెరాలను పరిశీలిస్తున్నామని సిఐ స్వామి నాయుడు పేర్కొన్నారు.

# ప్రేమ మధురమైన అనుభూతి !

తిరుమల : భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమై పోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయిన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి.



ఆధ్యాత్మికం

# స్విమ్మింగ్ పూల్‌ను వినియోగించుకోండి

## - ఏరియా జీఎం వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సిఇఆర్ క్లబ్ ఆవరణలోని స్విమ్మింగ్ పూల్ ను పున: ప్రారంభించినట్లు రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ స్విమ్మింగ్ పూల్ ను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొవాలని అన్నారు. సింగరేణి యజమాన్యం ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమము కోరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగానే క్రీడా మైదానాలను, పార్కులను ఆధునికరించడం జరిగిందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు, వారి కుటుంభ సభ్యుల ఆరోగ్యం కోరకు ఈ స్విమ్మింగ్ పూల్ ను పున:ప్రారంభించినట్లు వివరించారు. ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం వెంకటయ్య కార్మిక కుటుంబాలను కోరారు.

# చివరి ఆయకట్టు మంథని వరకు సాగునీరు చేరేలా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చివరి ఆయకట్టు మంథని వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు మంథని వరకు సాగు నీరు చేరెల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లి లోని బాలసదనం ప్రారంభించిన మూడు నెలల సమయంలోనే 18 మంది పిల్లలు చేరడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బాల సదనంలోని పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పిల్లలు సంతోషంగా గడిపేందుకు వీలుగా అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, ఈఈ నీటి పారుదల శాఖ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి మార్చ్ 18 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ నగర్లో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అంగన్ వాడి కేంద్రంలో హాజరు పట్టి సరిగ్గా నోట్ చేయడంలేదని, రోజువారి వచ్చే పిల్లలను హాజరు పట్టిలో పొందుపరచాలని, పిల్లలకు శుభ్రమైన భోజనం, గుడ్డు ఇస్తూ చదువు చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్, జానీ, ఖాజా, పద్మ, రేఖ, రైమ, ముంతాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి జిల్లా ఉ.ప్ర. కార్యదర్శిగా మార్కండేయ నియామకం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఐఎన్టియుసి యూనియన్ పెద్దపెల్లి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిగా కాలనీవాసి సింగరేణి కార్మికుడు, సీనియర్ కార్యకర్త వాసంశెట్టి మార్కండేయ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం యూనియన్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చీఫ్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు అడ్వైజరీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ మార్కండేయ నియామకపు పత్రాన్ని జారీ చేశారు. తన నియామకాన్ని ఖరారు చేసిన జనక్ ప్రసాద్ కు, అందుకు సహకరించిన యూనియన్ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాసు, యూనియన్ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి, రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్, జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా, ఎన్. నరసింహారెడ్డి, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు ధరంపురి, నాయకులు విజయ మోహన్, లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన
- పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు







**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ) ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్ , ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఎం.ఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంపుదలకై అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని వివిధ సంస్థలు, స్థలాలు ప్రదేశాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంపుదలకై మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఫిబ్రవరి 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగిన 158 వ అఖిల భారతీయ కార్యవర్గ సమావేశంలో భారత ప్రభుత్వం సమర్పించిన ఆదాయ బడ్జెట్ పన్నును బి ఎం ఎస్ సమర్పించిందని, ఈ బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగులకు ఉపశమనం లభించిందన్నారు. కానీ జనవరిలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో గౌరవనీయ ఆర్థిక మంత్రి కి భారతీయ మజ్దూర్ సంఘ్ పలు సూచనలు చేసినప్పటికీ ఆశించినంత విధంగా పూర్తిగా అమలు చేయలేకపోయారని, ప్రస్తుత బడ్జెట్లో 75 లక్షల మందికి పైగా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ 95కు ఎలాంటిఉపశమనం లభించలేదని ఈ సాంకేతిక యుగంలో వెయ్యి రూపాయలతో జీవించడం కష్టతరమైతున్నందున పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారని వర్కింగ్ కమిటీ భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, మైనింగ్ కార్మికులు, తదితర రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ చేసిన పలు డిమాండ్లలో ఎంప్లాయ్మెంట్ ప్రావిడెంట్ ఫండ్ 95 యొక్క కనీస వెయ్యి రూపాయల పెన్షన్ నుండి 5000 పెన్షన్ వరకు వెంటనే పెంచాలని, చివరి నెల జీవితంలో 50% డి ఎ పెంచాలని, ఈపీఎఫ్ జీత పరిమితిని 15వేల నుండి 30 వేలకు పెంచాలని, ఈఎస్ఐ జీతం పరిమితిని 21,000 నుండి 42,000 కు పెంచాలని, ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలని, భీమా ఆర్థిక రంగంలో 100% విదేశీ పెట్టుబడులను నిషేధించాలని, స్కీం వర్కర్లకు ప్రభుత్వ. ఉద్యోగులతో సమానంగా జీతం, సామాజిక భద్రత కల్పించాలని, అసంఘటిత కార్మిక రంగానికి బోర్డులను ఏర్పాటు చేసి వాటికి తగిన నిధులను కేటాయించాలని పలు అంశాలపై మంగళవారం అదనపు కలెక్టర్ వేణుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ సింగరేణికాలరీస్ కార్మిక సంఘ్ సెంట్రల్ సెక్రటరీ మాదాసి రవీందర్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి లు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు




**లక్షెట్టిపేట, మార్చి 18, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కొత్త శ్యామల అనే మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన ఘటన ఈ నెల 16న చోటు చేసుకోగా పోలీసులు 2 రోజుల్లో కేసును ఛేదించారు. నిందితురాలు సముద్రాల వసంతను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ అల్లం నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఎదురు ఇంట్లో ఉండే నిందితురాలు వసంత పథకం ప్రకారం శ్యామల మెడలోని సుమారు 3తులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని పరార్ అయ్యిందన్నారు. బాధితురాలు శ్యామల పిర్యాదు మేరకు పారిపోయిన మహిళను అదుపులోకి తీసుకొని గొలుసు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం

## - తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య

## - తండ్రి , అత్తమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

**రామగిరి (ది క్రైమ్ న్యూస్) మార్చి 18:-** పేద ప్రజలకు నిత్యం సేవా చేయడమే మా లక్ష్యం అని ముత్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. మంగళవారం రామగిరి మండలం ముత్యాల గ్రామంలో గోదావరిఖని మంథని ప్రధాన రహదారిపై లావణ్య నాగరాజు తండ్రి కన్నం బొందయ్య అత్తమ్మ రామగిరి నంబమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యం అని వేసవిని దృష్టిలో పెట్టుకొని బాటసారిలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని లావణ్య తెలిపారు. తాము పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేయడమే తమ మొదటి కర్తవ్యం అని అన్నారు.. త్రాగునీరు అందించడం గొప్పదానమని దాహార్తి తీర్చడం మహా పుణ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహాపాదయాత్రకు ప్రజల బహ్మారధం

- రైతుల పాపం రేవంత్ సర్కార్కు తాకుతది • కాళేశ్వరం సేఫ్ అయితే గోదారిని ఎందుకు ఎండబెట్టారు
- రైతులకు నీళ్లు అందించకా కాంగ్రెస్ ప్రభుత్వం గొస పెడుతుంది • వెంటనే రివర్స్ పంపింగ్ చెసి గోదారిని నీళ్లతో నింపాలి
- గోదావరి గోసను కేసీఆర్‌కి విన్నవించేందుకు గోదావరిఖని టూ ఎర్రవెల్లి మహపాదయాత్ర
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదు తెలంగాణ రైతంగాన్ని అరిగొస పేడుతున్నా రెవంత్ సర్కార్క పాపం తకుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిగొసను, ప్రజల రైతులు బాధలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కో ఆర్డినేటర్ బోడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి గొస మహ పాదయాత్ర రెండవ రోజు పెద్దపల్లి నుండి సాగింది. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహాన్నికి, అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే చందర్ పూల మాలలు వేసారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కులిందని నెపం మ్మెపి కాంగ్రెస్ ప్రభుత్వం బాదునాం చెసిందని కాళేశ్వరం సేవ్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడారని కాళేశ్వరం సేవ్ గా ఉంటే గోదావరి నది ఎందుకు ఎండిదని ప్రశ్నించారు. మెడిగడ్డలో కుంగిన ఫిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మరమత్తు చేయడం ల్లెదో చేప్పాలన్నారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి జీవం పోస్తే అబద్ధాపు హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నరన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. తెలంగాణ బీల్లకు సస్యశామలం చేసేందుకు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరినదిని నిండుకుండలగా మార్చి రైతులకు సాగునీరు, తాగునీరు అందించారన్నారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ



దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందన్నారు. ఈ మహా పాదయాత్ర అన్నధాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో నీళ్లను అపి రివర్స్ పంపింగ్ చేసి గోదావరి నదిని నిండుకుండలాగా మార్చలాని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నుండి మెదలైన మహ పాదయాత్రకు ప్రజలు బహ్మరథం పట్టారు. మాజీ ఎమ్మెల్యే చందర్ కి హరతులు పడుతూ గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లో పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, రఘువీర్ సింగ్ గంట రాములు మాజీ కార్పోరేటర్లు పూదరి చంద్రశేఖర్ హన్మంతూ బిక్షపతి పెద్ది వెంకటేష్ తబ్రేష్ మద్దతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంల మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజు కౌటం బాబు బండారి ప్రవీన్ ఆర్యనపల్లి శ్రీనివాస్ కొడి రామకృష్ణ బచ్చాల రాములు మేతుకు దేవరాజు ఇరుగురాళ్ల శ్రావన్ ఉప్పు రాజ్ కుమార్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ వెన్నం రవీందర్ పల్లె మధు కడమంచి శివ రేబెల్లి సాగర్ రామారాజు కిరన్ జీ ముద్దసాని సంధ్యారెడ్డి గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు







**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి లేడీస్ క్లబ్‌లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సింగరేణి రామగుండం రీజియన్ లోని 1,2,3, ఏ.ఎల్.పి నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్‌ల మహిళ సభ్యులు ఘనంగా ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో, ముఖ్య అతిధిలుగా సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ సతీమణి మాలతీ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ప్లానింగ్ అండ్ (పా) కె.వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి, గౌరవ అతిథులుగా రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య సతీమణి వనజా, 1వ డివిజన్ జీఎం లలిత్ కుమార్ సతీమణి అనిత, 3వ డివిజన్ జీఎం సుధాకర్ రావు సతీమణి అలివేణి, ఏ.ఎల్.పి జీఎం నాగేశ్వర రావ్ సతీమణి లక్ష్మి, ప్రాజెక్టు అధికారి గుప్తా సతీమణి లలితా, రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి సతీమణి పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళా సభ్యులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు శ్రీమతి మాలతీ సూర్యనారాయణ, శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగుల భార్యలుగా మన పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తూ, ముందుకు వెళ్లుతున్నారని, తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా, కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాలలో తమకు తామే సాటిగా నిరూపించుకుంటున్న మహిళల గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. అటువంటి మహిళల గొప్పతనాన్ని చాటి చెప్పుకోవటానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని అభిప్రాయపడ్డారు. ఇక అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమములో నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల మహిళ సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతే బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు

## - టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్



**కేశవపట్నం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుఖ్ ప్యాడ్లు, పెన్నులు పలు వస్తువులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ... పదవ తరగతే బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టుగా భావించి విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని కోరుతూ విద్యార్థులు పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, నాయకులు తిరుపతి, హిసమోద్దీన్, సదానందం, అజయ్, ప్రశాంత్, అభిద్ ఆరిఫ్, రాజు, అయాన్, వీరయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహణ



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సహకారంతో స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఈ నెల 20 నుండి మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేదం నిర్వాహకులు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రామగుండం రెండవ డివిజన్ డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. 20 గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం ఒంటి గంట వరకు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాధ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు, ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి

## - అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు





**లక్షెట్టిపేట, మార్చి 18, (ది క్రైమ్ న్యూస్):** మానవ అక్రమ రవాణా అరికట్టాలి అని అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలం లోని డిఆర్డిఎ ఐకేపీ కార్యలయంలో మానవ అక్రమ రవాణా పైన గ్రామ సంఘ ప్రతినిధులకి గ్రామ సంఘ సహాయకుల కీ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... మన దేశం లో మానవ అక్రమ రవాణా చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ల దాకా ముఖ్యంగా మహిళా లల్లో ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు.అనంతరం డిపీఎమ్ వేణుగోపాల్ మాట్లాడుతూ ..ఈ యొక్క అక్రమ రవాణాకి ముఖ్యంగా పేదరికమే కారణమని పేదరికం నిరక్షరాష్యత కారణంగానే ఈ యొక్క అక్రమ రవాణా జరుగుతుందని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ఏపీఎం లక్ష్మి, సీసీ లు లచ్చన్న, సురేందర్, వసంత, సుమలత, రాజమని, అకౌంటెంట్ వెంకటేష్, జాముని వివో లీడర్స్ వివోఏ పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్



**ధర్మపురి, మార్చి 18, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం అద్యక్షులు జక్కు రవీందర్ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాపాదయాత్రలో పాల్గొన్న పట్టణ టిఆర్ఎస్ నాయకులు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** మహా పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు మంగళవారం కాలనీ పట్టణ టీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం మహా పాద యాత్రలో కొనసాగుతున్న చందర్ ను పెద్దపల్లి లో కలుసుకున్న నాయకులు పూల మాలలు వేసి మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ.. గోదావరి నది ఎండిపోవడంతో, రైతుల ప్రయోజనార్థం పంట పొలాలకు సాగునీరు లేక ఎండిపోతున్న దుస్థితిని ఏర్పడిందన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసేందుకు ఎర్రవెల్లి పంహౌష్ వరకు మహాపాద యాత్రగా బయలుదేరినట్లు ఆయన తెలిపారు. చందర్ ను స్వాగతించిన వారిలో కాలనీ పట్టణ అధ్యక్షులు సదయ్య మాజీ కార్పొరేటర్ ఎం. కిషన్ రెడ్డి, రాకేష్ దాసరి బాలరాజు, జి. రామచందర్, కుమార్ నాయక్, ఒ. శంకర్, తమ్మవేని కుమార్, మొగిలి, సుజాత, సంధ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నృసింహుని సన్నిధిలో కామినేని దంపతుల ప్రత్యేక పూజలు



**ధర్మపురి, మార్చి 18, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు మంగళవారం కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. శశిధర్ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప దర్శనం అనంతరం దేవస్థానంలో జరుగు అన్నదానంనకుగాను1,00,000/-విరాళంగాఅందించారు. తదుపరిదేవస్థానంకార్యాలయంలో గల ఇఓగారి ఛాంబర్‌లో శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్,పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన క్వాలిటీ అధికారులు



**ముత్తారం.మార్చి.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మైదంబండ, హరిపురం, ముత్తారం, అడవిశ్రీరాంపూర్ గ్రామాలలో జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. 2023-34 సంవత్సరంలో ఎంజీ ఎన్ ఆర్ ఈజీ ఎస్ పథకంలో భాగంగా 1.65 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక గ్రామంలో వేసిన సీసీ రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించలేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ పరిశీలనలో ఏఈఈ దీవ్యశ్రీ, డీఈఈ పద్మ, ఏఈ సురేష్ వారితో పాటు పిఆర్ ఏఈ వరలక్ష్మి, ఈఈ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# నకిలీ వైద్య పత్రాలతో ఉద్యోగ ప్రయత్నం... ఇద్దరి రిమాండ్

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని పశు వైద్యశాలలో అటెండర్ గా పనిచేస్తున్న కత్తి దేవమ్మ(55) అనే మహిళతో పాటు మరో వ్యక్తిని నకిలీ వైద్య పత్రాలతో ఉద్యోగ ప్రయత్నానికి పాల్పడిన కేసులో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బోయినపల్లి మండలం మల్లాపూర్ కు చెందిన కత్తి దేవమ్మ గాలిపెల్లి పశు వైద్యశాలలో అటెండర్ గా పనిచేస్తుండగా ఉద్యోగాన్ని తన కూతురుకు పెట్టించడం కోసం చింతకుంటకు చెందిన విశ్రాంత వెటర్నరీ ఉద్యోగి జెరిపోతుల సంజీవ్(63) అనే వ్యక్తి సహాయంతో కరీంనగర్ లోని సన్ షైన్ ఆసుపత్రిలో తాను కాలేయ వ్యాధితో బాధపడుతున్నట్లు నకిలీ వైద్య ధృవపత్రాలు సృష్టించి సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసింది. కాగా దేవమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలన చేయించగా దేవమ్మ వైద్య పత్రాలు నకిలీవని గుర్తించిన గాలిపెల్లి పశువైద్యశాల వైద్యురాలు కొండ ఇందిరా ఈనెల 8న ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కత్తి దేవమ్మ, జెరిపోతుల సంజీవ్ ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని రిమాండుకు పంపినట్లు ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## కాలువ నిర్మాణ నిధుల మంజూరుకు మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ



**ఇల్లంతకుంట(ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో కాలువ నిర్మాణం చేపట్టేందుకు అసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. పెద్దలింగాపూర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాలువ నిర్మాణ ఆవశ్యకతతోపాటు గత ప్రభుత్వ చర్యలను ఎమ్మెల్యే కవ్వంపల్లి మంత్రికి వివరించారు. సమస్యలు విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పెద్దలింగపూర్ లో సాగునీటి కాలువ కోసం భూమి కేటాయింపుతోపాటు కాలువ నిర్మాణానికి రూ.3.19 కోట్ల రూపాయల మంజూరుకు ఆమోదం తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):**పదవ తరగతి పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థులకు పిఆర్ ఫౌండేషన్ బాసటగ నిలిచింది. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని, బాగాచదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎల్లవేళల అండగా పిఆర్ ఫౌండేషన్ ఉంటుందని రమేష్ భరోసా కల్పించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్,సలేంద్రరవి,బద్దిపల్లి స్వామి, మిట్టపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కాదు - ప్రజలను దోచేపరిపాలన

- కాంగ్రెస్ పై తిరుగుబాటు మొదలైంది
- గోదావరి గోసతో కాంగ్రెస్ పతనం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ప్రజలను దోచే పరిపాలన కొనసాగుతోందని, గోదావరి గోస మహాపాదయాత్రతో పాలక కాంగ్రెస్ ప్రభుత్వంలో వణుకు ప్రారంభమ య్యిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మహా పాదయాత్ర రెండవరోజు సందర్భంగా మంగళవారం బందంపల్లి స్వరూప గార్డెను నుండి కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ సాగునీటి వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు. మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందని చందర్ అతెలిపారు. ఎండిపోయి నెర్రెలువారిన గోదావరి నదితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతుల కన్నీళ్లను తుడిచారని గుర్తు చేశారు.అయితే కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై అపవాదులు వేస్తూ, ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలని చూసే ప్రయత్నాలు వికటించాయని మండిపడ్డారు. కాళేశ్వరమంటే మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌజులు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెంట్స్, 141 టీఎంసీల కెపాసిటీ గల 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని చందర్ వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. **పాలన చేతకాని కాంగ్రెస్ ముఖ్యమంత్రి :** ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి పాలన చేతకాక తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని చందర్ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని, ప్రజల చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు, ఎడారిగా మారిన విధానాన్ని ప్రజలకు వివరించే విధంగా 180 కిలోమీటర్ల యాత్ర సాగుతుందన్నారు. గోదావరి నుండి ఎర్రబెల్లి వరకు ఈనెల 22వరకు కొనసాగే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మాజీ



ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పాక్స్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అఫ్జల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లులతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బిసిలకు ముప్పై వేల కోట్లను కేటాయించాలి

- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్

**జగిత్యాల, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ప్రతినిధి జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో ప్రవేశ పోయే బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలని, ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు గత ప్రభుత్వాలు మొండిచెయ్యి చూపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసి లకు 100 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయిస్తామని హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలను నామ మంత్రంగానే 6,7 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా చట్టసభల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు పొందేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వాటిని అమలు జరిగేలా, బిసి లకు సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని, బిసి లకు కాంట్రాక్టులో 40 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి



రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ స్రామాట్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య,లతోపాటు లతోపాటు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్‌తో దేశానికి ఎంతో మేలు జరిగే అవకాశం

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్ టౌన్, మార్చ్ 18(ది క్రైమ్ న్యూస్):** వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగు తుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, జంగ సునీల్ రెడ్డి, అన్నాడి రమణారెడ్డి, సిరిసిల్ల నర్సయ్య, గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు, వర్ణ దేవేందర్ రెడ్డి, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# “మానవ మనుగడకు ప్రకృతే ఆధారం”

• ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ

**జమ్మికుంట మార్చి 18 (ది క్రైమ్ న్యూస్):** ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల పిన్సిపాల్ డా.కె. రామకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజి కళాశాలలో తెలుగు, ఆంగ్లం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన “భారతీయ సాహిత్యంలో పర్యావరణ పరికల్పన “ ( ఈకో– ఫంక్షన్ ఇన్ ఇండియన్ లిటరేచర్) అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమివార్ కు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సావనీర్ పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సెమినార్ కు వివిధ జిల్లాలకు చెందిన 82 మంది అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి లేకుండా మానవ మనుగడ కష్టమన్నారు. ప్రకృతి పర్యావరణం పై వందల సంఖ్యలో కవులు, రచయితలు రచనలు చేశారన్నారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా చిప్కో, నర్మదా బచావో వంటి ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. పర్యావరణ విధ్వంసం ఎలా జరిగిందో కవులు, రచయితలు తమ రచనలలో ప్రతిభింబించారన్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదమన్నారు. ప్రకృతి వల్లే వర్షాలు కురిసి, పచ్చదనం ఏర్పడి, పంటలు పండుతున్నాయన్నారు. ప్రకృతిని ఆరాధించే సంస్కృతి గల గొప్పదేశం భారతదేశమన్నారు. పర్యావరణ లోపం వల్లనే అకస్మాత్తుగా ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు వస్తున్నాయన్నారు. పచ్చదనం, పర్యావరణం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.రాజావిశ్వనాథం, హుజరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఇందిరాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, శ్రీనివాస్, అధ్యాపకులు






డా.గణేష్, డా.రాజేంద్రం, కిరణ్ కుమార్, డా.రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఉమాదేవి, రాజకుమార్, అరుణ్ రాజ్, సాయికుమార్, ప్రశాంత్, పలు కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుడే ఆదర్శంగా హిందూ సంఘటన జరపాలి

- హనుమాన్ జయంతికి భారీగా తరలిరావాలి
- యువతకు విశ్వహిందూ పరిషత్ నేతల పిలుపు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హనుమంతుడి శక్తిని ప్రేరణగా తీసుకొని బజరంగి పేరుతో హిందూధర్మ రక్షణ కొరకు బజరంగదళ్ కొనసాగుతోందని నడుస్తుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం అన్నారు. హనుమాన్ జన్మదినం సందర్భంగా ఏప్రిల్ 1న జిల్లాకేంద్రంలో నిర్వహించబోయే హనుమాన్ విజయయాత్ర కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా ముఖ్యకార్యకర్తల సమావేశం, గోడప్రతులను మంగళవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సనాతన హిందూధర్మం తిరిగి పునర్వైభవ స్థితిని పొందడంలో భాగంగా విశ్వవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందన్నారు. ఇతర దేశాల్లో హిందువుల వేడుకలు ఘనంగా జరగడం, కుంబమేళాలో అనేక దేశాలకు చెందిన ప్రముఖులు పుణ్యస్నానాలు ఆచరించడం ఇందులో భాగమేనన్నారు. అనేక యేళ్ళుగా ప్రాణాలకు తెగించి విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న యువకుల త్యాగఫలితమే నేటి సనాతనధర్మమని అభిప్రాయం వ్యక్తం చేశారు. హనుమాన్ విజయయాత్రలో భాగంగా పెద్దపల్లి పట్టణాన్ని కాషయమయం చేసేలా హిందువులు శోభయాత్రలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ఆవిష్కరణ పై మంత్రి పొన్నంకు బాధ్యత లేదా?

• కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే దీక్షలకు కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా సునీల్ రావు మాట్లాడుతూ..... మండల కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్ రాం ల విగ్రహాలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు. మహనీయుల విగ్రహాలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో విగ్రహాలను పార్టలకతీతంగా ఏర్పాటు చేశాం కానీ తిమ్మాపూర్లో మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహలపై అశ్రద్ధ వహించడం భాదాకరమన్నారు. విగ్రహల ఆవిష్కరణపై మంత్రి పొన్నంకు బాద్యత లేదాని ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లి పూర్తి భాద్యత తీసుకోవాలని తన పరిధిలోని అంశం కాదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగా రావ్, బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, బూట్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్, వేల్పుల రవీందర్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, కామెర శ్రీనివాస్, నేదునూరి గంగరాజం, సముద్రాల లక్ష్మణ్, ఉప్పులేటి రాజు, కామెర వెంకటేష్ లు సంఘీభావం ప్రకటించగా, జేఏసి నాయకులు సుగుర్తి



జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య, వంతడుపుల సంపత్, కనకం రాములు, బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, పార్నంది జలపతి, ఎలుక అంజయ్య, సంగుపట్ల మల్లేశం, కోయడ మురళి, వేల్పుల మల్లయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పిట్టల మహేష్, సునీల్ రెడ్డి, మల్లేశం గౌడ్, గొల్ల గణేష్, ఇనుకొండ సంపత్,పాములగారి రాజ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సమావేశంలో పాల్గొన్న హెచ్ఎంఎస్



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ లో జరుగుతున్న జాతీయ స్థాయి సమావేశానికి సింగరేణి ప్రాంతం నుండి హెచ్.ఎం.ఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ హమ్మద్ మంగళవారం బయలుదేరి వెళ్లారు. డిల్లీ లోని ప్యారే లాల్ భవన్ లో జరిగిన నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ వర్కర్స్ మీటింగ్ లో సింగరేణి ప్రాంతం నుండి ఆయన పాల్గొన్నారు. సాయంత్రం ఆయన ఫోన్ లో మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న యాంటీ వర్కర్స్, యాంటీ ఫార్మర్స్, యాంటీ పీపుల్స్ పాలసీస్ అనే నినాదం, ప్రవేశపెట్టిన నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలనే డిమాండ్లపై సమావేశం జరిగిందని తెలిపారు. అలాగే ఈనెల 20న దేశవ్యాప్తంగా “విరోధ్ దివాస్” గా తీర్మానించడం జరిగిందని రియాజ్ వివరించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రష్యా ప్రతినిధుల ఆసక్తి

• రాష్ట్రంలో అనుకూలతలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 18:** పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించిన రష్యా ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంగళవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో రష్యా ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి వివరించారు. గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐ గా తెలంగాణను తీర్చి దిద్దేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో రష్యా కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని ప్రతినిధులను కోరారు. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల్లో అధిక శాతం తెలంగాణలో తమ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. జీసీసీలకు హబ్ , వ్యాక్సిన్ కేపిటల్‌గా హైదరాబాద్ మారిందన్నారు. యూఎస్ తర్వాత అతిపెద్ద జీసీసీని అమ్జెన్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం తమకు గర్వకారణమన్నారు. టీ హబ్, టీ వర్క్స్ వంటి సంస్థల ద్వారా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఇన్నోవేషన్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇతర అంశాల్లో రష్యా ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పౌర సేవలను ప్రజల





ముంగిటకు చేర్చేందుకు రష్యాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులపై అధ్యయనం చేస్తామన్నారు. సమావేశంలో రష్యా ప్రభుత్వ ప్రతినిధులు లిడ్‌మిలా ఒగారోడోవా, డిమిత్రీ స్టారోస్టిన్, రామిల్ ఖిస్మాటుల్లిన్, వెరా ప్రోంకినా, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోండి

- పదవతరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ
- 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5వేలు నగదు బహుమతి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 18:** పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. రామిని రమేష్ స్మారకార్థం ఆయన సోదరుడు రామిని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఏరేజర్, రబ్బర్, స్కేల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... చదువుకు మార్కులే కొలమానం కాకూడదు కానీ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మార్కులు సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు 24 మంది 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేలు నగదు బహుమతి అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షులు గద్దల శంకర్, కాపురవేన భాస్కర్, నాయకులు చెల్కల జవహర్, మేడగొని రాజన్న, వేగోలపు శ్రీనివాస్, మట్ట రాజు, కాట అనిల్, కొండవేన సుధాకర్, మట్ట ఓదెలు, పంకు, బాలయ్య, మల్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్బస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

• వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్
• నిబంధనలు పాటించని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ సీజ్
• జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం లోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ లో సోమవారం రాత్రి గర్బస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లు చేస్తున్నారు అనే సమాచారం మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ( గర్భస్థ శిశువు లింగ ఎంపిక నిషేధిత చట్టం) నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషిన్, ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయడం జరిగిందని, ఈ నర్సింగ్ హోమ్ కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుతున్నారని, ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు అనగా సివిల్ వర్క్స్ నడుచుచుండగా అదే అపరిశు భ్రమైన వాతావరణం లో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం, కనీసం పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదని, సరిగా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదని, చట్ట ప్రకారం రెండు సంవత్సరముల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరచవలసి ఉండగా అలా చేయడం లేదని పేర్కొన్నారు. డా. లావణ్య గైనకాలాజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా వారితో పాటు అర్హత లేకున్నా డా శ్రీనివాస్ , ఎం. బి. బి. ఎస్. కూడా స్కానింగ్ చేస్తున్నాడని, డా. లావణ్య వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూ వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదన్నారు. స్కానింగ్




రికార్డులకు, ఫామ్ ఎఫ్ లకు మరియు ఒ.పి. రిజిష్టర్ లో ఉన్న వివరాలకు పొంతన కలవడం లేదని, ఇలాంటివి గర్బస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లను నిర్వహించుచున్నారు అనుటకు అస్కారం కలుగుతున్నయని అనుమతి లేని డాక్టర్ లు కన్సల్టేంట్ గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుతున్నదని, ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగిందిని అన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం...

- శిక్షణలో భాగంగా కొత్తపల్లి పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ. మూడునెలల పాటు కొనసాగనున్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి






**కరీంనగర్ టౌన్, మార్చ్ 18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ. ప్రొబెషనరీ ఐపీఎస్ వసుంధర ఫౌరెబి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త పైప్ లైన్ తవ్వారు.. నామమాత్రంగా పూడ్చారు

- అడవిశ్రీరాంపూర్ హైస్కూల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు






**ముత్తారం.మార్చి.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో హై స్కూల్ ఆవరణలో బోర్ వేసి అక్కడి నుండి గ్రామ పంచాయతీ ముందు ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు వరకు నీటి సౌకర్యం కోసం నూతన పైప్ లైన్ తీశారు.పైప్ లు వేసి పైప్ ల కోసం తవ్వినటువంటి గుంతలను నామమాత్రంగా పూడ్చారు.దీంతో రోడ్డుపై, గ్రామపంచాయతీ వద్ద మట్టి అలాగే వదిలేసి దానిపై బండ రాళ్ళను వేశారు.ఇది సింగిల్ రోడ్డు కావడంతో అడవిశ్రీరాంపూర్ గ్రామం నుండి ముత్తారం నిత్యం వాహనాలు ప్రయాణిస్తాయి.దీంతో రోడ్డు సరిగా పూడ్చకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరని అటుగా వెళ్లే గ్రామస్తులు,ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా జిల్లా పరిషత్ పాఠశాలలో బోర్ వేసి వాటర్ ట్యాంక్ కు కలెక్షన్ ఇచ్చారు.అయితే ఆ పైప్ ల కోసం తవ్విన గుంతలను కాంట్రాక్టర్ పూడ్చడం మరిచారు.స్కూల్ ఆవరణ కావడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు ఆ గుంతల్లో పడితే భాద్యులు ఎవరని విద్యార్థుల తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఎక్కడి పైపులు అక్కడే పడవేసి నామమాత్రంగా పనులు ముగించారని ఏదైనా ప్రమాదం జరిగితే సదరు కాంట్రాక్టరే భాధ్యత వహించాలని పలువురు కోరుతున్నారు.దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.

## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్..

శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం..

- గ్రంథాలయాల సమూల మార్పుకు శ్రీకారం • పోటి పరీక్షలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నాం
- హుజురాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన • కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్‌కు ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ
- ఎమ్మెల్సీ, విప్ గా ఉన్నప్పుడు హుజురాబాద్ కు వెయ్యి కోట్ల నిధులు ఏందుకు తీసుకురాలేదు?
- కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడిన ప్రణవ్..




**హుజురాబాద్ మార్చి 18 (ది క్రైమ్ న్యూస్):** రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు. వసతులపై ఆరా తీశారు. 1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని, హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని, సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు. ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని,అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు? ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని,అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు. జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ.. జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని, గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ, కొట్టిన వీడియోలు, రైతులను అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసు అని అన్నారు. సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు లాప్స్ అవుతున్నాయి.. అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం, మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్దికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# రక్షకబట నిలయంలో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**ధర్మపురి, మార్చి 16, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణంలోని పోలీస్ స్టేషన్లో రక్షక భటులు మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని గోదావరి నది తీరమున కొలువు ధీరిన ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవాలయం కలదు. ఇక్కడ గత కొన్ని రోజులుగా బ్రహ్మోత్సవాలు జరుగుచుండగా అందులో భాగంగానే మంగళవారం సాయంత్రం వేల స్వామి వారి దక్షిణాదిగ్యాత్ర, ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్లో కలియుగ దైవానికి వెంకటేశ్వర స్వామి వారికి సిఐ రాంనర్సిహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయం నుండి స్వయంబు శ్రీ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ, బాజాబజంత్రీలు ముందునడవగా సేవ మోయు బోయిలు గంగపుత్రులు తమ ఇష్టదైవం అయిన అఖిలాండ కోటి బ్రహ్మ%శీ%డ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తమ భుజస్కంధాలపై మోస్తూ పట్టణంలోని పురవీధులగుండా కారాగృహమునకు తీసుకెళ్ళారు. అనంతరం రక్షక భటులు అయిన ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో బుగ్గారం ఎస్సై శ్రీదర్ రెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, గొల్లపల్లి ఎస్సై సతీష్ లు సతీ సమేతంగా పాల్గొని స్వామివారిని పోలీస్ స్టేషన్ లోకి తమ ఆడపడుచులతో స్వామివారి కి మంగళ హారతులతో స్వాగతం పలికి వేదిక పై ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చక బృందం తో స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రక్షకభట నిలయం నుండి పట్టణంలోని గాంధీ చౌక్ నుండి సంగి వాడ మీదుగా స్వామి వారిని ఉత్తర దిగ్యాత్రకు తీసుకెళ్లగా దారి పొడవునా భక్తులు, పట్టణ వాసులు మంగళహారతులతో మొక్కులు చెల్లించుకోగా స్వామివారి ఊరేగింపు పట్టణంలోని మందోట ఉసిరిక చెట్ల వాగు వరకు కొనసాగించారు. ఆలయ సనాతన ధర్మం ప్రకారం వేదపండితులు, ఆలయ అర్చక పురోహితులు వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను వేదికపై ఆసీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పూజలో పాల్గొనేందుకు చుట్టుపక్కల కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఓసిపి.త్రీ కార్మికులను కలిసిన నాయకులు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసిపి.త్రీ ప్రాజెక్టులో మంగళవారం ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు బి.శంకర్ నాయక్ సందర్శించారు. ఉదయం ప్రాజెక్టుకు వచ్చిన ఆయన ఆయా విభాగాల్లో పనులు చేస్తున్న కార్మికులను కలుసుకొని నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల విధుల నిర్వహణకు అనుకూలంగా యంత్రాలను మరమ్మత్తులు చేపించి అందుబాటులో ఉంచాలని ప్రాజెక్టు యాజమాన్యాన్ని కోరారు. ఓసీపీ ల ద్వారా అధిక ఉత్పత్తిని తీసుకుంటున్న యాజమాన్యం ఉత్పత్తి దశలో నడుస్తున్న యంత్రాల మరమ్మత్తుల చేయించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతున్న యాజమాన్యం లక్ష్యసాధనకు వినియోగించేందుకు నూతన యంత్రాలను కొనుగోలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని, చెడిపోయిన యంత్రాలను నడపడం వల్ల పలు ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాపాయంలో పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం యంత్రాల మరమ్మత్తుల విషయంలో శ్రద్ధ చూపాలని, అలాగే నూతన యంత్రాలను కొనుగోలు చేసి తెప్పించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే తమ యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు పనులు స్తంభింప చేస్తామని శంకర్ నాయక్ హెచ్చరించారు. కార్మికులను కలిసిన వారిలో ఆయనతోపాటు యూనియన్ కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్రమ్, ఉప ప్రధాన కార్యదర్శి ఐ. సంపత్ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు కె. సత్యనారాయణ రెడ్డి, నాయకులు సాలిగామ మల్లేష్, కొంగర రవీందర్, ఆకుల రాజిరెడ్డి, చల్ల శ్రీనివాస్, మల్లికార్జున్, ఓదెలు, శేషు కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మణరావు, శ్రీనివాస్, బిఎస్. రావు, ఎస్.కె నయీమ్, జి. నర్సయ్య, ఎస్. చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి , వాడిన సూదులు, సిరంజిలు అన్ని రోడ్డు పైనే..

- అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆసుపత్రి యాజమాన్యం... • నోసోకోమియల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం..
- ఇలా ఐతే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిస్తితి ఏంటి... • రూ. 5000 జరిమానా విధించిందిన మున్సిపల్ కమిషనర్...
- చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం: జిల్లా వైద్యాధికారి.. • బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2016 ఉల్లంఘన..

**జగిత్యాల ప్రతినిది, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల బైపాస్ రోడ్డు, అశోక్ నగర్ లో గల శ్రీలలిత కిడ్నీ కేర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం, హాస్పిటల్ బయో వేస్ట్ వ్యర్థాలు తీసుకొని వచ్చి రోడ్డు ప్రక్క ఉన్న కెనాల్ పై పారేయడం వల్ల చుట్టు ప్రక్కల ఉన్న వారికి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, అంతే కాకుండా నీళ్లు కలుషితమై జంతువులకు, ప్రజలకు హాని కలిగే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సూదులు, సిరంజిలు, పగిలిన గాజు వంటి వ్యర్ధ పదును వస్తువులు, రక్తం తో కూడిన దూది, మానవ కణజాలాలు, ఉపయోగించిన బ్యాండేజ్, డ్రెస్సింగ్‌లు, చేతి తొడుగులు, మూత్ర నాళ ట్యూబ్ లు, ద్రవ వ్యర్థాలు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ఉద్దేశ్యం.. ప్రజారోగ్యాన్ని మరియు పర్యావరణాన్ని కాపాడటానికి బయోమెడికల్ వ్యర్థాలను సరైన నిర్వహణ చాలా ముఖ్యమైనది. బయోమెడికల్ వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోవడం వల్ల అంటు వ్యాధులు వ్యాప్తి చెందుతాయి, ఆరోగ్య సంరక్షణ కార్మికులకు, సాధారణ ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుంది.శ్రీలలిత కిడ్నీ కేర్ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి చుట్టూ ఉన్న ప్రజలకు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.ప్రమాదకరమైన బయోమెడికల్ వ్యర్థాలకు గురికావడం వల్ల మానవ ఆరోగ్యానికి వ్యాధి లేదా గాయం కావచ్చు. వైద్య వ్యర్థాలను సరిగ్గా శుద్ధి చేయకపోవడం వల్ల , హెపటైటిస్ అనేవి సాధారణంగా వ్యాపించే మూడు వైరస్‌లు. కలుషితమైన సిరంజిలు, సూదుల నుండి వచ్చే గాయాల ద్వారా ఇవి వ్యాపిస్తాయి. నోసోకోమియల్ ఇన్ఫెక్షన్లు న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు, జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందుతాయి.. మల్టీ కేర్ ఆసుపత్రి చట్టాల అతిక్రమించి ఉల్లంఘన:... – బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2016 ఉల్లంఘన.. – పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రూల్స్ ఉల్లంఘన.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2010 ఉల్లంఘన.. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం: జిల్లా వైద్యాధికారి.. ఈ విషయం పై జిల్లా వైద్యాధికారి ని వివరణ అడుగగా , నిజా నిజాలు పరిశీలించి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2010 ప్రకారం తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకొని, ఇలాంటివి మళ్ళీ పునవృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియ చేసారు..

# విశ్వేజి

## సిల్కీ మృదువైన పొడవాటి జుట్టు కావాలంటే ఈ నీటితో తలస్నానం చేయండి..

మీరు సిల్కీ మృదువైన మరియు మెరిసే జుట్టు కోసం చూస్తున్నట్లయితే, మీరు టీ లేదా టీతో మీ జుట్టును కడగడం వంటి ఇంటి నివారణను అనుసరించవచ్చు. ఇది అంతగా ప్రసిద్ధి చెందింది కానీ పెరుగుతున్న ప్రజాదరణ పొందింది. ఈ పురాతన అభ్యాసం జుట్టు రాలడాన్ని అరికట్టడానికి సహజమైన మరియు సంపూర్ణమైన విధానం. ఈ కథనంలో, ఆరోగ్యకరమైన, దృఢమైన జుట్టు కోసం టీ-ఇన్ఫ్యూజ్డ్ వాటర్‌ను ఉపయోగించడం వెనుక ఉన్న ప్రయోజనాలు మరియు పద్ధతుల గురించి తెలుసుకుందాం. చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి, డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది. టీలో పోషకాలు టీ, బ్లాక్ టీ అయినా, గ్రీన్ టీ అయినా లేదా హెర్బల్ టీ అయినా, లెక్కలేనన్ని జీవరసాయన సమ్మేళనాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ జుట్టు పెరగడానికి చాలా సహాయపడతాయి. పాలీఫెనాల్స్ మరియు కాటెచిన్స్ వంటి ఈ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడి మరియు వాపుతో పోరాడే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి. ఈ రెండూ జుట్టు రాలడానికి దోహదం చేస్తాయి. అదనంగా, టీ విటమిన్లు మరియు విటమిన్ ఇ మరియు ఐరన్ వంటి ఖనిజాల మూలం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిర్వహించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టును కడుక్కోవడానికి టీ-ఇన్ఫ్యూజ్డ్ నీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల విరిగిపోయే అవకాశం ఉన్న మృదువైన, తక్కువ పెళుసుగా ఉండే తంతువులు ఏర్పడతాయి. స్కాల్ప్ వాపును తగ్గిస్తుంది టీ వాటర్‌లోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కాల్ప్‌ను ఉపశమనం చేస్తాయి మరియు జుట్టు రాలడానికి దోహదపడే అంతర్లీన సమస్యలను పరిష్కరిస్తాయి. చుండ్రు మరియు స్కాల్ప్ ఇన్ఫ్లమేషన్ వంటి పరిస్థితులు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిరోధిస్తాయి. టీలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఓదార్పు లక్షణాలు సమతుల్య మరియు ఆరోగ్యకరమైన స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జుట్టు పెరుగుదలకు సరైన పరిస్థితులను మెరుగుపరుస్తుంది. మీ జుట్టు సంరక్షణ దినచర్యలో టీ నీటిని ఎలా చేర్చుకోవాలి? బ్రూయింగ్ టీ: మీకు ఇష్టమైన టీని తయారు చేయడం ద్వారా ప్రారంభించండి. బ్లాక్ టీ, గ్రీన్ టీ మరియు చమోమిలే లేదా రేగుట వంటి హెర్బల్ టీలు ప్రముఖ ఎంపికలు. టీని చల్లబరచడం: బ్రూ చేసిన టీని గది ఉష్ణోగ్రతకు చల్లబరచడానికి అనుమతించండి. మీ జుట్టుకు లేదా తలకు నష్టం జరగకుండా ఉండటానికి వేడి టీని ఉపయోగించడం మానుకోండి. హెయిర్ రిన్స్: మీ జుట్టును షాంపూతో తలస్నానం చేసిన తర్వాత, చివరిగా టీ నీళ్లతో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. దీన్ని మీ స్కాల్ప్‌కి సున్నితంగా మసాజ్ చేయండి మరియు చల్లటి నీటితో శుభ్రంగా కడిగే ముందు కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు, జుట్టు దువ్వెన.



# మెట్టినింట విజయగాథ!

ఆడబిడ్డలకు 'పుట్టిల్లు అన్ని వేళలా స్వర్గం' అంటారు. మెట్టినింట షరతులు వర్తిస్తాయని జాగ్రత్తలు చెబుతారు. ఆ అమ్మాయికి పుట్టింటి ప్రేమ కన్నా మిన్నగా మెట్టినింట ఆదరణ లభించింది. అమ్మకూచిగా ఉన్నప్పుడు నాన్న ఆంక్షలతో ఆగిన నాట్యం.. భర్త ప్రోత్సాహంతో మళ్లీ జీవం పోసుకుంది. అత్తగారిచ్చిన ధైర్యంతో వెస్ట్రన్ నృత్యరీతులపై పట్టుసాధించింది. జుంబా ఆటతో హైదరాబాద్ నుంచి ఆల్ ఇండియాఫేమస్ అయ్యింది జుంబా విజయ. ఆశయ సాధనలో ఆనంద తాండవమాడుతున్న విజయ తుపురాని విజయగాథ ఇది.. మా పూర్వికులది విజయనగరం. మా తాతగారు ఉద్యోగరీత్యా జంషెడ్‌పూర్ వెళ్లి, అక్కడే స్థిరపడ్డారు. మా నానమ్మ కృష్ణవేణికి మ్యూజిక్ టీచర్‌గా మంచి పేరుంది. నేను ఆమె దగ్గరే కర్ణాటక సంగీతం నేర్చుకోవడం మొదలుపెట్టాను. అలా గాత్రంలో నా ప్రస్థానం ప్రారంభమైంది. ఓ రోజు టీవీ చూస్తూ డ్యాన్స్ చేస్తున్న నన్ను నానమ్మ గమనించింది. నా ఉత్సాహం గుర్తించి కూచిపూడి గురువు భాస్కరం గారి దగ్గర శిక్షణలో చేర్పించింది. మొదటి కోరిక.. మా చిన్న నానమ్మ హైదరాబాద్‌లో ఉండేది. తాను జవహర్ బాలభవన్‌లో కర్ణాటక గాత్ర సంగీతం నేర్పించేది. నేను వేసవి సెలవులకు ఆమె దగ్గరికి వచ్చేదాన్ని. బాలభవన్‌కు వెళ్లేదాన్ని. అక్కడే జానపద నృత్యంలో శిక్షణ తీసుకునేదాన్ని. ఇలా 1986 నుంచి 95 వరకు ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంప్‌లకు హాజరయ్యాను. ఆ సమయంలో ఆల్ ఇండియా రేడియో రికార్డింగ్ స్టూడియోలో కోరస్ పాడాను. దూరదర్శన్ కోసం జానపద నృత్యం చేశాను. ఆ రోజుల్లో హైదరాబాద్ నగరం చూశాక ఇక్కడికి రావాలి, ఇక్కడే ఉండాలి అనుకున్నాను. అప్పట్లో హైదరాబాద్ చాలా అందంగా, విశాలంగా ఉండేది. ఎలాగైనా ఈ నగరంలో బతకాలన్నది నా మొదటి కోరిక. బ్రేక్ డ్యాన్స్.. డ్యాన్స్ నేర్చుకోవడం నాన్నకు, బాబాయిలకు ఇష్టం ఉండేది కాదు. నానమ్మ సపోర్ట్‌తో నేర్చుకున్నాను. అయినా స్కూల్లో చదివే వరకే%ాా% ఆ తర్వాత అన్నీ బంద్ అనేవాళ్లు.



కాలేజీ రోజుల్లో డ్యాన్స్ కొనసాగించాలని చాలా పోరాడాను. ఇంట్లో వద్దన్నారు. వాళ్ల మాట వినక తప్పలేదు. డిగ్రీలో అడుగుపెట్టగానే నా కాళ్లు కట్టేసినట్టు అనిపించింది. బీకామ్ చదువుతూనే ఒక స్కూల్లో టీచర్‌గా పనిచేశాను. ప్రాథమిక తరగతులకు సాంఘిక శాస్త్రంతోపాటు కంప్యూటర్ చెప్పేదాన్ని. స్కూల్ యాక్టివిటీస్ బాధ్యతలన్నీ నాకే ఇచ్చారు.

మెట్టినింటి మంచితనం.. ఆర్మీలో 8వ డోగ్రా ఇన్‌ఫెంట్రీలో పనిచేసే (కల్నల్) శరత్‌తో 2003లో పెండ్లి అయింది. వాళ్లది అమలాపురం. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అలా హైదరాబాద్‌లో జీవనం సాగించాలన్న చిన్ననాటి కల నా పెండ్లితో నిజమైంది. మెట్టినింట్లో అడుగుపెట్టాక నా జీవితమే మారిపోయింది. పుట్టింట్లో ఆడపిల్లల జీవితం తన ఇష్టాలకు తగ్గట్టుగా ఉంటుంది. అత్తవారింట్లో ఆంక్షల చట్రంలో ఇరుక్కుపోతుంది. కానీ, నా జీవితంలో వేరేలా ఉంది. ఓ రోజు %ాా% 'కొరియోగ్రాఫర్ కావాలన్నది నా కల. డ్యాన్సంటే చాలా ఇష్టం. కానీ, మా ఇంట్లో సహకారం లేక నా ప్రయాణం ఆగిపోయింది' అని మా ఆయనతో చెప్పాను. 'హైదరాబాద్‌లోనే ఉంటున్నావు కదా.. నీకు ఇష్టమైన డ్యాన్స్ నేర్చుకోరాదు' అంటూ ఆయన నన్ను ప్రోత్సహించారు. దాంతో చెదరిన కలలు నిజం చేసుకునే అవకాశం వచ్చింది! మా ఆయనే నా ధైర్యం.. మా ఆయన ప్రోత్సాహంతో వెస్ట్రన్ డ్యాన్స్ నేర్చుకోవడానికి వెళ్తుంటే 'ఈవిడేమిటి? పెండ్లయింది. పిల్లలున్నారు. మన ఇంటావంటా లేనేలేదు' అని అత్తవారి తరఫు బంధువులు గొణిగేవాళ్లు. 'మీకెందుకు? పిల్లల్ని మంచిగా చూసుకుంటున్నది. మాకు ఇంత వండి పెడుతున్నది' అని మా అత్తగారు తన చెల్లెళ్లు, బంధువులను వారించేది. 'తన ఆనందం కోసం నేర్చుకుంటే.. తప్పేముంది? ఎందుకు ఆపాలి?' అని గొడవపడేది. మా చిన్నాన్న వాళ్లు కూడా వద్దన్నారు. మా ఆయన ప్రోత్సాహం, మా అత్తగారి మద్దతు దొరికాక నేనెందుకు భయపడాలి. వద్దన్నా నేర్చుకున్నాను. జుంబారే.. ఒక డ్యాన్స్ నేర్చుకున్న తర్వాత మరో డ్యాన్స్ నేర్చుకుంటూపోయాను. సల్సా, బచాట, హిప్‌హాప్, కాంటెంపరరీ, ఆఫ్రో, రెగథాన్, వాల్‌కింగ్, బెల్లీ ఇలా.. 17 రకాల వెస్ట్రన్ డ్యాన్స్‌లు నేర్చుకున్నాను. కొరియోగ్రాఫర్ కావాలన్న నా కోరిక కాలేజీలో అడుగుపెట్టాక ఆవిరైంది. పెండ్లి తర్వాత ఆ కలా నిజమైంది. ఆస్ట్రేలియా నుంచి వచ్చినవాళ్లు 2011లో హైదరాబాద్‌లో జుంబా శిక్షణ నిర్వహించారు. ఆ డ్యాన్స్ ఫార్మ్ కూడా నేర్చుకున్నాను. రెండు నెలల తర్వాత జుంబా ట్రైనర్‌గా కెరీర్ మొదలుపెట్టాను. నిజానికి.. జుంబా డ్యాన్స్ కాదు. ఎరోబిక్స్ లాంటిదే! సాధారణంగా దీనికి వెస్ట్రన్ మ్యూజిక్ వాడతారు. మనవాళ్లు బాలీవుడ్ పాటలు వాడటం వల్ల చాలామంది డ్యాన్స్ అనుకుంటారు. జుంబా అంటే ఎవరికీ తెలియని రోజుల్లోనే నేను నేర్చుకున్నాను. ఇప్పుడు జుంబా పేరు చెబితే ఎవరికైనా నేను గుర్తుకొస్తాను. ఏడేండ్లలో అయిదు వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాను. 2023లో తొమ్మిది నగరాల్లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. జుంబాను నాకు నేర్పిన వాళ్లు చెప్పిన ఫార్మాట్‌లో 2017 వరకు నేర్పాను. ఆ తర్వాత నేనే ఒక కొత్త ఫార్మాట్ డిజైన్ చేసి ఫిట్‌నెస్ ట్రైనింగ్ ఇస్తున్నాను. ఈ ఫిట్‌నెస్ గురించి వచ్చే వార్తల్లో నా ఫొటోలు చూసి మా అత్తగారు మురిసిపోతారు. ఒకప్పుడు డ్యాన్స్ వద్దన్న బాబాయే నా పేరు పత్రికల్లో చూసి గర్వపడుతున్నారు. కొన్ని విజయాలు మనుషుల ఆలోచనల్ని మారుస్తాయి. ఆ మార్పు మా బంధువుల్లో చూశాను. ఆశలకు ప్రపంచమే సరిహద్దు.. జిమ్‌లో చేసే వర్కవుట్స్‌కు అనుగుణంగా డ్యాన్స్ స్టెప్స్ డిజైన్ చేశాను. మా ఫిట్‌నెస్ సెంటర్‌కు కొందరు మోకాళ్ల నొప్పులతో వస్తుంటారు. బ్యాక్ పెయిన్, అప్పర్ బాడీ పెయిన్‌తో బాధపడేవాళ్లూ వస్తుంటారు. వాళ్లందరికీ ఒకే రకమైన పద్ధతిలో స్వాప్, హ్యాండ్ మూవ్‌మెంట్స్ చేయిస్తే సమస్యలు వస్తాయి. అలాగని ఆ వర్కవుట్లకు దూరంగా ఉంటే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడలేరు. కాబట్టి వాళ్లకు కష్టం కాకుండా, సమస్యలు పోయేలా వర్కవుట్స్ చేయించాలి. అందుకోసమే నేను కొత్త విధానంలో డ్యాన్స్ డిజైన్ చేశాను. వీటితో మంచి ఫలితాలు వస్తున్నాయి. నేను డిజైన్ చేసిన డ్యాన్స్ ఫార్మాట్‌కి జుంబా పేరుకు బదులు అని పేరు పెట్టాను. డ్యాన్స్ ఫిట్‌నెస్ హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ అన్నమాట! భారతీయ నగరాల్లో దీనికి ప్రాచుర్యం కల్పిస్తూ ఫిట్‌నెస్ ట్రైనర్స్‌కి శిక్షణ ఇస్తున్నాను. ఈ డ్యాన్స్‌ని ప్రపంచవ్యాప్తం చేయాలన్నది ఇప్పుడు నా ముందున్న లక్ష్యం.

## చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి

### డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.



గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోసం గుమ్మడికాయను ఎలా ఉపయోగించాలి? గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. 30 సం.తర్వాత కుంభరాశిలో శని సూర్య శుక్ర కలయికతో త్రిగ్రహ యోగం: జాక్‌పాట్ కొట్టేదెవరు? గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ ఫేషియల్ టోనర్ గుమ్మడికాయ ఫేషియల్ టోనర్‌ను తయారు చేయడానికి, గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ ఓదార్పు సువాసనను జోడిస్తుంది. గుమ్మడికాయ టోనర్‌ని ఉపయోగించడానికి, కాటన్ ప్యాడ్ సహాయంతో ముఖానికి అప్లై చేయండి. గుమ్మడికాయ హెయిర్ మాస్క్ నోరూరించే గుమ్మడికాయ హెయిర్ మాస్క్ పొడి మరియు దెబ్బతిన్న జుట్టును పునరుద్ధరించగలదు. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.


# మార్కెట్

## బ్యాంకుపై ఆర్‌బీఐ భారీ జరిమానా.. మార్కెట్లో స్టాక్ క్రాష్.. నిరాశ..




దేశంలోని బ్యాంకింగ్ రెగ్యులేటర్ సెంట్రల్ బ్యాంక్ ఆర్బీఐ కఠిన పనితీరును కొనసాగిస్తూనే ఉంది. నిబంధనల ఉల్లంఘనను క్షమించేదే లేదని తన వరుస చర్యలతో చెప్పకనే చెబుతోంది. కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాపై 1.4 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ బుధవారం తెలిపింది. ఆర్బీఐ చర్యలు నేడు బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో అల్లకల్లోలం కొనసాగింది. ఇంట్రాడేలో బ్యాంక్ స్టాక్ ధర 8.52 శాతం పతనమైన తర్వాత రూ.128.25కి పడిపోయాయి. ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఆర్బీఐ చర్యల కారణంగా కంపెనీ పనితీరుపై ఓ కన్నేసి ఉంచుతున్నారు. %=దీ× దీవషం%: బ్యాంకింగ్ వ్యవస్థపై భారీగా ఫిర్యాదులు.. %=దీ×% అంబుడ్స్‌మన్ డేటాలో కీలక విషయాలు ఇదే క్రమంలో రిజర్వు బ్యాంక్ మరో ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థపై కూడా చర్యలు తీసుకుంది. బంధన్ బ్యాంక్ తన సూచనలు పాటించనందుకు ఆర్బీఐ రూ.29.55 లక్షలు జరిమానాగా విధించింది. 'డిపాజిట్‌లపై వడ్డీ రేటు', 'బ్యాంకుల్లో కస్టమర్ సర్వీస్', 'రుణాలపై వడ్డీ రేటు' మరియు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల నియమాలు, 2006 నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆర్‌బీఐ ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాపై పెనాల్టీ విధించబడింది. ఇదే క్రమంలో ఎన్‌బీఎఫ్‌సీపై ఇండోస్టార్ క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై కూడా చర్యలు తీసుకుంది. రిజర్వు బ్యాంక్ ఆదేశాల ప్రకారం 2016లో మోసాలను పర్యవేక్షించటం, కేవైసీ ఆదేశాల్లోని కొన్ని నిబంధనలను పాటించనందుకు రూ.13.60 లక్షల పెనాల్టీ విధించినట్లు రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. పైన పేర్కొన్న అన్ని సందర్భాల్లోనూ రెగ్యులేటరీ సమ్మతిలో లోపాల కోసం జరిమానాలు విధించబడ్డాయి.

## సీక్రెట్ సక్సెస్ ఫార్ములా చెప్పిన గౌతమ్ అదానీ..!!



ముంబైలో జరిగిన ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న బిలియనీర్ గౌతమ్ అదానీ తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. అహ్మదాబాద్‌లోని ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ కూడా తన విజయానికి దోహదపడిన వ్యాపార మంత్రాలను పంచుకున్నారు. ముంబైలోని వజ్రాల వ్యాపారంలో 4 ఏళ్లు పనిచేసిన అదానీ తన 19వ ఏట మహానగరంలో స్థిరపడ్డాడు. అతి తన జీవితాన్ని ఊహించని మలుపు తిప్పిందని పెద్ద కలలతో దేశ ఆర్థిక రాజధానికి వచ్చిన గౌతమ్ అదానీ పేర్కొన్నారు. 1985 ఎన్నికల తర్వాత రాజీవ్ గాంధీ ప్రధాని కావటంతో దిగుమతుల నిబంధనల సరళీకృతం చేయబడ్డాయి. చిన్న పరిశ్రమలకు అవసరమైన పాలిమర్ దిగుమతి చేసుకుని 23వ ఏట అదానీ ప్రారంభించారు. రాబోయే మూడింటిలో దశాబ్దాల తర్వాత ప్రపంచ దేశాలు భారత్‌కు తలుపులు తెరుస్తాయని అదానీ పేర్కొన్నారు. %హ్శీఏని శీఏవస%: రాకెట్ లాగా మారిన మినీరత్న స్టాక్.. ఒకే ఒక్క ఆర్డర్‌తో పరుగులు.. అదానీ సక్సెస్ ఫార్ములాలు.. - మీ విజయం ఎంత పెద్దదో, మీ లక్ష్యం అంత పెద్దదిగా ఉండాలని అదానీ అంటుంటారు. విజయానికి నిజమైన కొలమానం మీ విజయాల్లో కాదు, మీ విజయాలతో వచ్చే ప్రతికూలతలను అధిగమించే సామర్థ్యంలో ఉంటుందని సక్సెస్ మంత్రాలో చెప్పారు. - ప్రపంచం సంక్లిష్టమైనది. సరళత సూత్రంపై విక్రయించడం సులభం. సరళత లక్ష్యం అయితే, సంక్లిష్టతను నిర్వహించగల సామర్థ్యం కూడా. ఇది మిమ్మల్ని ఇతరుల నుంచి వేరు చేస్తుందని అదానీ చెబుతుంటారు. లోతులేని ఒడ్డున నివసించే వారి కంటే లోతైన నీటిలో నావిగేట్ చేయడానికి మిమ్మల్ని మంచి పోరాట యోధునిగా చేస్తుందని అంటారు. - భారత్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం డైనమిక్ మోడల్‌కు అనువైన విధానం అవసరమని అన్నారు. వ్యూహాత్మక భేదం మూలాలు తరచుగా బుకిష్ జ్ఞానం, పాశ్చాత్య-కేంద్రీకృత నమూనాల పరిమితులను గుర్తించడంలో ఉంటాయి. పుస్తకాలు, సాహిత్యం నుంచి ఆలోచనలను పొందడం చాలా ముఖ్యమని అన్నారు. అయితే ఇవి ప్రభావితం చేయగల గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రభావవంతమైన కథకుల అభిప్రాయాలని గుర్తుంచుకోవాలని అదానీ అన్నారు. %+శీశ్రీస ఞ్వ%: ఆకాశాన్ని తాకిన గోల్డ్ రేటు.. రేటు చూసి కేకలు వేస్తున్న పసిడి ప్రియులు.. - ఎదిగే సమయంలో తరచుగా ఎదురయ్యే విమర్శలను తట్టుకునే సామర్థ్యం అవసరం. మీరు ఎంత ఎత్తుకు ఎదుగుతున్నారో, విమర్శలను ఎదుర్కోవడానికి మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోవాలని అదానీ అన్నారు. ఇది పురోగతికి ఆటంకం కలిగించడానికి బదులుగా, మీరు తప్పుగా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఇది అంతర్గత బలాన్ని పెంపొందించుతుంది. ఇది తీవ్రమైన వ్యతిరేకత ఎదురైనప్పటికీ మీ నమ్మకాలకు కట్టుబడి ఉండే శక్తిని ఇస్తుందన్నారు. - ఎల్లప్పుడూ వినయంగా ఉండాలని అదానీ పేర్కొన్నారు. వినయం గొప్ప ధర్మం, దాని సహాయంతో మీరు ప్రతిదీ సాధించవచ్చు. వినయం అంటే మీ గురించి తక్కువ ఆలోచించడం కాదు. కానీ మీ గురించి కొంచెం తక్కువగా ఆలోచించడం అని అర్థం. నిజమైన నాయకత్వం అనేది ఒకరి స్వంత విజయాలను గుర్తించడంలో ఉంది. ఇదే క్రమంలో అదానీ తన తల్లిదండ్రుల నుంచి ప్రేరణ పొందినట్లు పేర్కొన్నారు. తమ ఇంటికి మూల స్తంభం అమ్మేనని గౌతమ్ అదానీ చెప్పారు. ఉమ్మడి కుటుంబాన్ని గట్టిగా నిలబెట్టిందన్నారు. మా పెద్ద కుటుంబాన్ని కలిసి ఉంచాలనే ఆమె నిబద్ధత నాకు కుటుంబ విలువలు, నమ్మకాలకు పునాది వేసిందని పేర్కొన్నారు. తన తండ్రి మంచి వ్యాపారవేత్త అని ఆ రోజుల్లో కేవలం మాటపై నమ్మకంతో వ్యాపారం చేసేవారని అన్నారు.

## ఆకాశాన్ని తాకిన గోల్డ్ రేటు..

### రేటు చూసి కేకలు వేస్తున్న పసిడి ప్రియులు..

నిన్న రేటు తగ్గి ఊరటనిచ్చిన పసిడి ధరలు.. నేడు అమాంతం పెరిగాయి. దీంతో అసలు బంగారం ధరలు తగ్గుతాయా లేక మరింత పెరుగుతాయా అనే అయోమయంలో కొనుగోలుదారులు ఉన్నారు. నేడు 100 గ్రాముల ధర ఏకంగా రూ.2,700 పెరిగింది. దేశంలోని వివిధ నగరాల్లో నేటి రిటైల్ 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.250 పెరిగింది. చెన్నైలో రూ.61,350, ముంబైలో రూ.60,600, దిల్లీలో రూ.60,750, కలకత్తాలో రూ.60,600, బెంగళూరులో రూ.60,600, కేరళలో రూ.60,600, వడోదరలో రూ.60,650, ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు నిన్నటి కంటే రూ.270 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో ప్రముఖ నగరాల్లో పెరిగిన నేటి రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.66,930, ముంబైలో రూ.66,110, దిల్లీలో రూ.66,260, కలకత్తాలో రూ.66,110, బెంగళూరులో రూ.66,110, కేరళలో రూ.66,110, వడోదరలో రూ.66,160, జైపూరులో రూ.66,260, లక్నోలో రూ.66,260, నాశిక్ లో రూ.66,140, మైసూరులో రూ.66,110, అయోధ్యలో రూ.66,260, నోయిడాలో రూ.66,260, గురుగ్రాములో రూ.66,260గా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని నగరాలైన విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కాకినాడ, విశాఖ, గుంటూరు, కడప, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ లలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.60,600గా ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.66,110గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో ఏపీ, తెలంగాణలోని నగరాల్లో వెండి ధరను పరిశీలిస్తే.. కేజీకి ధర రూ.1,800 పెరిగి రూ.80,000 వద్ద విక్రయించబడుతోంది.

# విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు

## ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు

### ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు చర్చలో లోకేశ్



అమరావతి : విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకొచ్చామని, అందులోని లోపాలు సరిదిద్ది కొత్త చట్టం తెస్తామన్నారు. ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతలో కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్‌కు క్యాబినెట్ ఆమోదం సంతోషాన్నిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు 2025ను మంత్రి లోకేష్ సభలో ప్రవేశపెట్టారు. బిట్స్ ప్రాంగణాన్ని అమరావతిలో ఏర్పాటు కోసం 70 ఎకరాలను కేటాయిస్తూ నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. డీప్ టెక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేసే చేయాలని పఎ÷-లాన్ చేస్తున్నాం. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీ- బిల్లును తీసుకొచ్చాం. అందులో కొన్ని లోపాలు ఉన్నాయి, వాటిని సరిదిద్ది సరికొత్త చట్టాలను తెస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.స్కూళ్లలో ఎన్సీసీతో పాటు- ప్లే గ్రౌండ్స్, ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులపై సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇచ్చారు. ఎన్సీసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు-పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామని, త్వరలో ఈ అంశానికి సంబంధించి నిర్ణయం తీస్కుంటామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులు, ఇతర అంశాలపై మానిటరింగ్ జరుగుతోందని మంత్రి లోకేష్ బదులిచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు- కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించా మని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్‌టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ- రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. ప్రైవేటు- విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోనే నాణ్యమైన విద్యను అందించేలా సంస్థలను తీసుకురావాలని ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్.. దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపడతామన్నారు.

# ప్రజాప్రతినిధులకు లడ్డూలాంటి వార్త

### ఆదివారం కూడా విఐపి బ్రేక్ దర్శనాలకు అనుమతి

తిరుమల : ఏపీ ప్రజాప్రతినిధులకు కూడా టీటీడీ లడ్డూలాంటి కబురు పంపింది. ఇప్పటివరకు సోమవారం నుంచి గురువారం వరకు మాత్రమే వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తుండగా.. ఇకపై ఆదివారం రోజు కూడా వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేసేందుకు టీటీడీ అంగీకరించింది. మొత్తంగా ఈప్రకటనతో ప్రజాప్రతినిధులకు ఊరట కలిగిందని చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే టీటీడీ శుభవార్త అందించింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణ ప్రారంభించేందుకు ఏర్పాట్లు- చేస్తుంది. సోమ, మంగళవారాలలో విఐపి బ్రేక్ దర్శనాలు.. బుధ, గురువారాలలో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలపై జారీ చేయనుంది. ఇదే సమయంలో మరోవైపు ఏపీ ప్రజా ప్రతినిధులకు కూడా తీపి కబురు చెప్పింది.. ఇప్పటి వరకు వారానికి నాలుగు రోజులు మాత్రమే సిఫార్సు లేఖలు పరిగణలోకి తీసుకుంటున్న టిటిడి ఇకపై ఏపీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సిఫార్సులేఖలపై ఆదివారం కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలు జారీ చేయనుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలను తిరుమలలో పరిగణలోకి తీసుకోవాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం.. వెంటనే ఏపీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలపై వారానికి రెండు రోజులు బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేయాలంటూ టీటీడీని ఆదేశించడం.. అదే విషయాన్ని తెలంగాణ సీఎంకు తెలియజేయడంతో తెలంగాణ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా తిరుమలలో తమ ప్రతినిధిని ఓఎస్డీగా నియమించింది. రెండు రోజుల క్రితం శ్రీవారి దర్శనానికి విచ్చేసిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అయితే ఏకంగా అటురాష్ట్ర ప్రభుత్వానికి ఇటు టీటీడీకి అల్టిమేటం ఇచ్చేశారు. రానున్న వేసవిలో తమ సిఫార్సు లేఖలు తెలంగాణ ప్రజలకు జారీ చేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకోకపోతే తెలంగాణ ప్రజాప్రతినిధులు అందరూ తిరుమలకు చేరుకొని టీటీడీతో తేల్చుకుంటామంటూ హెచ్చరిక జారీ చేశారు. ఇదే అంశం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడం రెండు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన శ్రీనివాస కళ్యాణం సందర్భంగా టిటిడి అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణను 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లుటిటిడి పత్రిక ప్రకటన విడుదల చేసింది.మరోవైపు సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ ఎలా సర్దుబాటు చేస్తుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మంత్రి పదవి రేసులో నేను ఉన్నా : ఎమ్మెల్యే బాలు నాయక్

హైదరాబాద్ : మంత్రి పదవిపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నోరు విప్పారు. తాను కూడా మంత్రి పదవికి పోటీలో ఉన్నానని బాలు నాయక్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో బాలు నాయక్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఇప్పటి వరకు తమ సామాజిక వర్గానికి చోటు లభించలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కేబినెట్‌లో మా వాళ్లు లేరు అనే అసంతృప్తితో తమ సామాజికవర్గం వారు ఉన్నారన్నారు. కేసీఆర్ హయంలో మా సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం లభించిందని అన్నారు. తమ సామాజిక వర్గానికి కేసీఆర్ ఎక్కడా అన్యాయం చేయలేదు.. అయినా కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు ఓట్లు వేశారు అని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. అధిష్టానం, సీఎం రేవంత్ మంత్రి పదవి విషయంలో సానుకూలంగా ఉన్నారని,మా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నేను కూడా పోటీలో ఉన్నా. నాకు డిప్యూటీ స్పీకర్, మావాళ్లకు ఇంకో ఏదో పదవి ఇస్తే కాదు.. కేబినెట్‌లో బెర్త్ కావాలని డిమాండ్ ఉంది. మైదాన ప్రాంతాలకు చెందిన ఏ గిరిజన నాయకుడికి కూడా మంత్రి పదవి దక్కలేదు అని బాలు నాయక్ తెలిపారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారం

### హాబీబ్‌నగర్ కానిస్టేబుల్ కిరణ్ గౌడ్‌పై కేసు

హైదరాబాద్ : నిజ జీవితంలో ఓ కానిస్టేబుల్ బెట్టింగ్ యాప్స్ కారణంగా ఇబ్బందుల్లో పడ్డాడు. ఇప్పుడు ఉద్యోగం కూడా పోయే పరిస్థితి వచ్చింది. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అది కూడా యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతటితో ఆగకుండా టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ టిప్స్ కూడా చెప్పటం మొదలెట్టాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసింది. కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్యూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు- బయటపెడుతూ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో వైకాపా దాడులు

### దాడులకు తెగబడ్డ వారిపై కేసులు నమోదు చేయండి

### సిపికి ఆదేశాలు ఇచ్చిన హోంమంత్రి అనిత

అమరావతి : ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు తిరుణాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. అడ్డుకున్న పోలీసుసిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో పోలీసులకు గాయాలయ్యాయి. లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరుణాలలో తెలుగుదేశం , జనసేన, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో ప్రభల ఊరేగింపు జరిగింది. టీడీపీకి చెందిన ప్రభ సెంటర్లో ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రభ వర్గం రెచ్చగొట్టే చర్యలకు దిగింది. వాటర్ ప్యాకెట్లు బాటిళ్లు రాళ్లు విసిరారు. ఇది గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపైనా రాళు ,, వాటర్ ప్యాకెట్‌లు విసిరారు. ఈ ఘటనలో నలుగురు పోలీసు సిబ్బంది, ప్రజలకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. రెచ్చగొట్టేలా దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేశారు. కాగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందస్తు ప్రణాళికతోనే రెచ్చగొట్టే చర్యలకు దిగి.. పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు కూడా గాయపడ్డారు.

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

### కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం

### మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం

అమరావతి : 50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

# కిలాడీ లేడీ అరెస్టు

### విచారణలో బయటపడ్డ ఘోరాలు

వరంగల్ : కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది.వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని పోలీసులు చెబుతున్నారు.

# సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

# పిల్లలను కాలువలో తోసేసి తండ్రి అదృశ్యం

### కూతురు మృతి..ప్రాణ్యాలతో బయటపడ్డ కుమారుడు

### తప్పించుకున్న ఫైనాన్స్ రాజు కోసం గాలింపు

కోనసీమ : ఇద్దరు పిల్లలను కాలువలోకి తోసేసి తండ్రి అదృశ్యమైన ఘటనతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి పిల్లి రాజు గ్రామంలో రెండు కోట్ల రూపాయలు మేరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక అదృశ్యం అయ్యాడు. పిల్లలు సందీప్, కారుణ్యలను రామచంద్రపురం మండలం తొగరువారి సావరం కాలువలో తోసివేసి.. ఆపై అదృశ్యమయ్యాడు. బాలుడు ఎలాగోలా ఒడ్డుకు చేరినా.. ఏడేళ్ల కారుణ్య ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని చూసి తల్లి విజయ శోకంలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలుంటే పరిష్కార మార్గాలు ఉంటాయని.. ఇలా చిన్నారులను తండ్రే ప్రాణాలు తీయాలనుకోవడం పట్ల వెంటూరు గ్రామంలో ఆవేదన వ్యక్తమవుతోంది. చెల్లెలు, తనను స్కూలు నుండి తీసుకుని వెళ్లి చనిపోదామని తండ్రి రాజు చెప్పాడని అంటున్నాడు ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన కుమారుడు సందీప్. మొదట తనను, తర్వాత చెల్లిని కాలువలోకి తోసివేశాడని చెబుతున్నాడు. తాను కాలువలో ఊస పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డానని, చెల్లి కాలువలో మునిగిపోయి చనిపోయిందని చెప్పాడు. ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్లో విషయం చెప్పినట్లు సందీప్ తెలిపాడు. గ్రామస్తుల నుండి రెండు కోట్ల రూపాయలకు అప్పులు చేసి.. తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో పిల్లి రాజు అదృశ్యం అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. కుమార్తెను చంపివేయటం దారుణమని ఆవేదన చెందుతున్నారు. కూలినాలీ చేసుకుంటూ కష్టపడిన సొమ్ములు దాచుకుంటే.. ఫైనాన్స్ వ్యాపారి రాజు ఈ విధంగా చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో అదృశ్యమైన ఫైనాన్స్ వ్యాపారి పిల్లి రాజు ఏమైపోయాడనేది మిస్టరీగా మారింది. గ్రామస్తులు నుండి అప్పులు తీసుకున్న రెండు కోట్ల రూపాయలు రాజు ఏం చేశాడు, రాజు ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడనే ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ద్రాక్షారామం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన పిల్లి రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

# మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

### కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీ-ఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

### రుచి చూసిన స్పీకర్, సిఎం తదితరులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించు కుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమా లోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమా నులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.





# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్-ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే.

ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపుట్ జిల్లాలో జరుగుతుంది.





# అభినయకు కాబోయే భర్త విశాల్ కాదు..కార్తీక్

తమిళనాడుకు చెందిన అభినయ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అభినయ మొదటి తెలుగు సినిమా 2009లో వచ్చిన "నాడోడిగల్" మలయాళ సినిమాకు రీమేక్ అయిన "శంభో శివ శంభో". రవితేజ హీరోగా వచ్చిన శంభో శివ శంభో సినిమాలో అవకాశం దక్కించుకొని చాలా ఫేమస్ అయింది. అలానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగా కూడా నటించి ప్రశంసలు అందుకుంది. ఆమె నటనతో ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారు. కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అభినయ .. మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే కొద్ది రోజుల క్రితం అభినయ నిశ్చితార్థం చేసుకుంది. ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయ పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఎవరు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనే విషయాల గురించి ఆరాలు తీసారు. కొందరైతే విశాల్‌తో ఈ అమ్మడి వివాహం జరగబోతుందంటూ ప్రచారాలు చేశారు. కాని అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసి అందరిలో ఉన్న అనేక అనుమానాలని పటాపంచలు చేసింది.కార్తీక్.. హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి కాగా, ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో కూడా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. మరి పెళ్లి తేది ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏది ఏమైన అభినయ పెళ్లి పీటలు ఎక్కుతున్ననేపథ్యంలో ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# కోర్టు మూవీలో అందరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ శ్రీదేవి

కోర్టు మూవీలో జాబిలి పాత్రలో తన నటనతో అందరినీ మాయ చేస్తున్న ముద్దుగుమ్మ శ్రీదేవి. ఈ అమ్మడుగు గురించి ఎంత చెప్పినా తక్కువే. తళు క్కుమనే అందం ఈ బ్యూటీ సొంతం. కోర్టు మూవీ రిలీజైన తర్వాత ఈ బ్యూటీ గురించి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నాని నిర్మాతగా ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కోర్టు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఇందులో పేదింటి అమ్మాయిగా శ్రీదేవి జాబిలి పాత్రలో నటించి తన పాత్రకు ప్రాణం పోసిందనే చెప్పాలి. దీంతో శ్రీదేవి నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయితుండటంతో చాలా మంది ఎవరు ఈ బ్యూటీ అంటూ నెట్టింట తెగ సెర్చ్ చేస్తున్నారు. అయితే కోర్టు మూవీలో జాబిల్లి పాత్రలో మెరిసిన చిన్నది ఏపీలోని కాకినాడకు చెందిన తెలుగు అమ్మాయినే ఈ ముద్దుగుమ్మనంట. దీంతో ఈ బ్యూటీ గురించి నెట్టింట్లో తెగ సెర్చ్ చేయగా జాబిలి పాత ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో బ్యూటీ అందానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ అయిపోతున్నారు. ఈ మూవీతోనే ఈ చిన్నది కుర్రకారు క్రష్ అయ్యిపోయింది.



# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.




# ఎంఎస్ ధోనితో యానిమల్ సినిమా తీసిన సందీప్‌రెడ్డి.?

ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లూ కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com